# ఇబ్బంది లేకుండా మరమ్మతు

- దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణకు

866 కోట్లు అవసరం: తుమ్మల

హైదరాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ పనులను ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేపడుతున్నామని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. మరమ్మతు పనుల పురోగతిపై బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో వరదనీరు తగ్గకపోవడం, వంతెనలకు ఇరువైపులా కట్టలు తెగిపోవడం కారణంగా మరమ్మతులు ఆలస్యమవుతున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. రోడ్ల పునరుద్ధరణ పనులు చాలా చోట్ల ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్ర, జాతీయ రహదారులకు తాత్కాలిక, పూర్తిస్థాయి పునరుద్ధరణకు అయ్యే అంచనా వ్యయాలను అధికారులు మంత్రికి సమర్పించారు. రాష్ట్ర రహదారులకు తాత్కాలిక ప్రాతిపదికన రూ.32.09 కోట్లు, శాశ్వత ప్రాతిపదికన రూ.866 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల తాత్కాలిక మరమ్మతుకు రూ. 2.20 కోట్లు, పూర్తిస్థాయి పునరుద్ధరణకు రూ.22.1 కోట్లు కావాలని పేర్కొన్నారు. ఈ అంచనాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు నివేదికను సిద్ధం చేయాలని అధికారులను తుమ్మల ఆదేశించారు.

ఆంధ్రజ్యోతి Thu, 29 Septembe
epaper.andhrajyo